# వెయ్యేండ్ల పరిపాలన యొక్క అపాయములు

వెయ్యేండ్ల పరిపాలన అనేది అపాయకరమైన సిద్ధాంతమని నేను తలంచుతున్నట్టు ఈ పాఠము యొక్క నామకరణం తెలుపుతుంది. నేను యిలా తలంచడానికి కారణా లున్నాయి. నిజమైన సువార్తను పడద్రోసి, క్రొత్త నిబంధన యొక్క మూలం మీదనే దాడి చేసే పలువిధములైన లక్షణాలు ఈ సిద్ధాంతం యొక్క ఉపదేశంలో ఉన్నట్టు నేను చూస్తున్నాను.

అంతే కాక, వెయ్యేండ్ల పరిపాలనను నమ్మే భక్తుల జీవితాల్లో దాని ఫలితాలను కొన్నింటిని నేను చూచాను. ఒకప్పుడు వారు పోరాడిన గొప్ప సువార్త సత్యాలను మరచిపోయి, ఈ సిద్ధాంతమందు మోజు కలిగియుండేలా మారిపోయిన వారిని నేను చూచాను. వారు వెయ్యేండ్ల పరిపాలనను గూర్చి మాట్లాడతారు, బోధిస్తారు, వ్రాస్తారు కూడా. దాని విషయమై గుడ్డి నమ్మకం కలిగియుంటారు. బోధించవలసిన అతి ప్రాముఖ్యమైన సందేశం వారికి వెయ్యేండ్ల పరిపాలనయే. అలాటి దానికి ఆశ్రయం కల్పించని సంఘాలను వారు దాటిపోతారు, తక్కిన సిద్ధాంతాల విషయంలో విభేదాలున్నా, ఈ ఉపదేశాన్ని అంగీకరించే వారి కొరకు వారు వెదకుతూ వెళ్లుతారు.

## వెయ్యేండ్ల పరిపాలనా సిద్ధాంతం

భవిష్యత్ కాలంలో భూమిమీద వెయ్యేండ్లు సార్వత్రికమైన నీతి నివసిస్తుందనేది ఈ వెయ్యేండ్ల పరిపాలన బోధయైయుంది. ఆ బోధ ప్రకారం, ఆ కాలానికి ముందు క్రీస్తు భూమిమీదికి వచ్చి ఆ కాలమందు ఆయన భూమిమీద పాలన చేస్తాడట. ఇతర పాయింట్లు ఉన్నా, యిది దాని సంక్షిప్త దర్శనమైయ్యుంది.

ఈ సిద్ధాంతాన్ని బైబిలు పలువిధాలుగా తప్పని నిరూపిస్తుంది. ప్రవచనంలోని రాజ్యము యింతకు ముందుగానే స్థాపింపబడిందని యిది సూచిస్తుంది. ఇప్పుడు క్రీస్తు దావీదు సింహాసనం మీద కూర్చుండి ఏలుబడి చేస్తున్నట్టు యిది తెలుపుతోంది. ఈ అంశాలు ఆ సిద్ధాంతాన్ని తప్పని నెట్టివేస్తున్నాయి. లేఖన భాగాల్లో స్పష్టంగా ఈ విషయం బోధించబడింది.

బైబిలు పఠన సూత్రాలలో సాధారణంగా గుర్తింపబడిన ఒకటేమంటే–అలంకారంతో కూడిన, స్పష్టంగా లేని లేఖన భాగాలు స్పష్టంగానున్న లేఖన భాగాల వెలుగులో

వ్యాఖ్యానించబడాలి అనేది. అయితే, వెయ్యేండ్ల పరిపాలనా వాదులు వారి సిద్ధాంతానికి అనుగుణ్యంగా మలుస్తారు అలా కాకపోతే వాటిని పూర్తిగా అలక్ష్యం చేస్తారు.

వెయ్యేండ్ల పరిపాలనా వాదులు బైబిలును నమ్మేవారమంటూ బహు గొప్పగా అతిశయిస్తారు, దాన్ని నమ్మనందుకు యితరులను నిందిస్తారు. అలంకార భాషను అలంకారంగా ఆలోచించే వారు బైబిలును నమ్మనివారి క్రిందనే వారు లెక్కకట్టతారు. మొదట అలంకార భాషను వ్యాఖ్యానించి స్పష్టంగానున్న లేఖన భాగాలను వాటికి అనుగుణ్యంగా మల్చడం సత్యాన్ని కనుగొనే మార్గమే కాదు. అయినా, ఏ విధంచేతనైనా తప్పుడు సిద్ధాంతాన్ని నిలుపుకోవాలని చేసే దోషభరితమైన ప్రయత్నమే.

వెయ్యేండ్ల పరిపాలన అనే సిద్ధాంతం దాని విశ్వాసులమీద ఎంత పట్టు కలిగి యుందంటే, తక్కినవాటన్నిటికంటె ఎక్కువైనది గాను, – రక్షింపబడే బోధకంటె ఎక్కువ, రక్తంతో కొనబడిన సంఘంకంటే మిన్నైనదైయుంటుంది. ఆ సిద్ధాంతం, ప్రభువు సంఘానికి సంబంధించిన బోధలను, "సంఘ కాలమును" దాని అనుచరులు ద్వితీయ స్థానానికి నెట్టివేసేలా చేస్తుంది. ఇది ఎలా జరుగుతుందో చూద్దాం.

## వెయ్యేండ్ల పరిపాలనా వాదుల విధానం మరియు ఉపాయం

రాజ్యమును గూర్చి ముందుగా చెప్పబడిన పాత నిబంధన లేఖనాలను వెయ్యేండ్ల పరిపాలనా వాదులు చదువుతారు, అది "సమీపంగా ఉన్నట్టు" యోహాను, యేసులు చేసిన ప్రకటనలను ఎరిగియున్నారు. అయినా, అది స్థాపింపబడలేదని, ముందుకు జరుపబడిందని వారు తీర్మానిస్తారు. దానిని ఆలస్యంగా చేసినట్టు ప్రభువు ఏమైనా సూచించాడా లేక అలా సూచించే లేఖన భాగాలు ఏమైనా ఉన్నాయా? లేవు. అయితే, వారికి ఆ ఆలోచన ఎక్కడనుండి వచ్చింది? రాజ్యమును గూర్చియు, సింహాసనమును గూర్చియు పాత నిబంధన లేఖన భాగాలను వారు చదివి, భూ సంబంధమైన, పదార్థ సంబంధమైన రాజ్యాన్ని వారు తెలియజేస్తారు. యోహాను, యేసులు ప్రకటించిన రాజ్య విషయంలో కూడా వారు అలాగే చేస్తారు. యేసు అలాటి రాజ్యాన్ని స్థాపించినట్టు వారెక్కడా కనుగొనలేరు గనుక, ఆయన దాన్ని అటు తరువాత చేశాడని వారు తీర్మానిస్తారు.

ప్రవక్తలచే ప్రవచింపబడి, యోహాను యేసులచే ప్రకటింపబడిన రాజ్యము యొక్క స్వభావాన్ని గూర్చిన వారి భావన తప్పు అనేది వెయ్యేండ్ల పరిపాలనా వాదులకు తట్టనట్టుంది. దానియేలు 2:44లో ముందుగా చెప్పబడిన రాజ్యము రోమా రాజుల కాలంలో స్థాపింపబడుతుందని వారు చెప్తుతారు. ఆ రాజ్యం స్థాపించాలనే కృత నిశ్చయంతో ప్రభువైన యేసు వచ్చారన్న సంగతిని వారంగీకరిస్తారు. ఏదియెలాగున్నా, యూదులు ఆ రాజ్యం కొరకు సిద్ధపడియుండలేదు గనుక, వాయిదా వేయవలసిన అవసరం యేసుకు ఏర్పడిందనే వారు చెప్తుతారు.

వెయ్యేండ్ల పరిపాలనా వాదుల ప్రకారం, రోము మరోసారి పునర్జీవింపబడి లోకాన్ని ఏలనైయున్నది. దానియేలు 2:44 నెరవేర్పుకు అవకాశాన్ని కల్పించడానికి వారు యిలా అంటారు. రెండవ ప్రపంచ యుద్ధంలో ఇటలీ తిరిగి రంగంలోనికి వస్తుందని వెయ్యేండ్ల

పరిపాలనా వాదుల కలాలు వేగంగా ప్రవహించాయి; కాని కీలక శక్తులు అణచబడిన తరువాత, కలాలు నిశబ్దమై నిలిచాయి. ప్రభువైన యేసు కాలంలోని అంగీకరించని యూదులవలె ఏకమైన సైన్యాలు దేవుని ఏర్పాట్లను అడ్డుకునేవా?

ఈ విషయాల్లో దేవుని జాప్యాన్ని గ్రహించలేమని వెయ్యేండ్ల పరిపాలనా వాదులు అంటారు. ప్రభువుకు ఏర్పాట్లను వారు ఆరోపించిన తరువాత అవి నెరవేరక పోయేసరికి, ప్రభువు తన ఏర్పాట్లను వాయిదా వేశాడట లేక మార్చాడనే నిర్ణయానికి వారు వస్తారు. దీనికి బదులు, దేవుని ఏర్పాటులను గూర్చిన వారి భావాలే తప్పు అనే నిర్ణయానికి వారు ఎందుకురారు?

## వెయ్యేండ్ల పరిపాలనా వాదం యొక్క చిక్కులు

పాత నిబంధన ప్రవచనంలోని రాజ్యం స్థాపించబడింది. హెబ్రీ. 12:28, కొలస్సీ. 1:13, ప్రకటన 1:9 వంటి లేఖన భాగాలచే నిస్సందేహంగా అది సూచింపబడింది. రాజ్యం ఉనికిలో ఉన్నట్టు ఈ లేఖన భాగాలు గుప్తంగా సూచించడమే కాదు, దాన్ని అవి ప్రకటిస్తాయి. "నిశ్చలమైన రాజ్యము పొంది ..." అని హెబ్రీ. 12:28 అంటుంది. కొలస్సీ. 1:13లోని పౌలు యొక్క ప్రతిపాదన "తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా" దేవుడు మనలను చేసినట్టు తెలుపుతుంది. ప్రకటన 1:9లో "రాజ్యములో ఆయన ఒక సహోదరుడై యున్నట్టు" యోహాను సూచించాడు.

దావీదు సింహాసనం మీద కూర్చుండడానికి గాను, దేవుడు క్రీస్తును లేపాడు (అపొ. 2:30, 31). "ఆయన ... క్రీస్తును మృతులలోనుండి లేపి ... పరలోకమునందు ఆయనను తన కుడిపార్శ్వమున కూర్చుండబెట్టుకొని యున్నాడు" (ఎఫెసీ. 1:20, 21). క్రీస్తు, "పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి... ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను" (హెబ్రీ. 1:3). దావీదు యొక్క గుడారము (అపొ. 15:14-17) ఆత్మ సంబంధమైన విధానంలో నిర్మించబడినందున, పరిశుద్ధులతో అన్యజనులు ఏక పట్టణస్థులు లేక పౌరులుగా ఆధిక్యతలను అనుభవించవచ్చు. పైగా, క్రీస్తు యొక్క రాజ్యము ఆయన సంఘమేనని పోల్చి చూచిన లేఖనాలు సూచిస్తున్నాయి. ఆయనకు ఒకటి తప్ప వేరే శరీరం లేనందున మరియు ఆయన తన రాజ్యాన్ని ఏలుతూ, తన సంఘానికి శిరస్సైయున్నందున, వారు ఆ ఒక్కటే శరీరమైయుండాలని తెలియ వస్తుంది (ఎఫెసీ. 4:4).

వెయ్యేండ్ల పరిపాలన వాదులు రాజ్యం స్థాపింపబడినట్టు నమ్మరు, కాని సంఘం స్థాపింపబడిందని మాత్రం నమ్ముతారు. అంటే, సంఘమే రాజ్యమని వారు నమ్మరనుకో, అప్పుడు వారి ఆలోచన ప్రకారం, దేవుని సంకల్పంలో సంఘము ఏ పాత్ర వహించుతుంది?

రాజ్యాన్ని పోస్టుపోన్ చేయాలన్న నిర్ణయం తీసికొన్నప్పుడు, సంఘం దానికి బదులుగా ఆ స్థానంలో ఏర్పాటు చేయబడిందని వెయ్యేండ్ల పరిపాలనా వాదుల సిద్ధాంతం అంటుంది. ఈ సిద్ధాంతం ప్రకారం, రాజ్యం స్థాపించడానికి వీలుపడనట్లు యేసు చూచిన తరువాత, సంఘాన్ని స్థాపించాలనే తన ఉద్దేశాన్ని ప్రకటించాడట. ఆ బోధయే సరియైనదైనట్టయితే,

రాజ్యము సమీపంగా ఉన్నదనే ప్రకటనలు ఆయన చేయకూడదని మనం అనుకుంటాం. అయితే దానికి భిన్నంగా అదే ఆయన చేసినట్టు మనకు తెలుసు. ఈ ఒకే వాస్తవం వెయ్యేండ్ల పరిపాలన వాదాన్ని శాశ్వతంగా తుడుచి వేస్తుంది. లూకా 10:9లో, "దేవుని రాజ్యము మీ దగ్గరకు వచ్చి యున్నదని" తన డెభ్బైమంది శిష్యులకు ప్రభువు ఆదేశించాడు. తన సంఘమును కట్టుదునని ఆయన వాగ్దానం చేసిన తరువాతనే ఈ ప్రతిపాదన చేయబడింది (మత్తయి 16:18). ఇది మనకు ఎలా తెలుసు? లూకా 10లో డెభ్బై మందికి యివ్వబడిన పరిమితియైన ఉత్తరువు, లూకా 9లోని రూపాంతరం తరువాతనే యివ్వబడింది. అయితే, మత్తయి 16లో తన సంఘమును కట్టుదునను ప్రభువు యొక్క వాగ్దానం, మత్తయి 17లో రికార్డు చేయబడిన రూపాంతరానికి ముందు చేయబడింది. అందును బట్టి, రాజ్యము దగ్గరకు వచ్చి యున్నదని లూకా 10లో చెప్పుచున్నది, మత్తయి 16లో తన సంఘాన్ని కట్టుదునని వాగ్దానం తరువాతనే జరిగింది. మరో విధంగా చెప్పాలంటే, సంఘాన్ని కట్టాలన్న తన ఉద్దేశాన్ని ప్రకటించిన తరువాతనే, రాజ్యము "దగ్గర"లో ఉన్నదని ప్రభువు ప్రకటించాడు.

సంఘాన్ని కట్టుదుననే ప్రభువు యొక్క ప్రకటన, రాజ్యమును గూర్చిన ఆయన వాగ్దానాలను రద్దుపరచలేదు లేక విడిచిపెట్టలేదు. ఇంతకు సత్యమేమంటే, సంఘమును గూర్చిన ఆలోచన దేవుని మనస్సులో ఉంటూనే ఉంది. దాన్ని గూర్చి దాని నమూనాను గూర్చి పౌలు ఎఫెసీ. 3లో యిలా అన్నాడు, "దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున ..." (11 వ.). అదే అధ్యాయంలో, అద్భుతంగా స్తుతి చెల్లించే తీరులో పౌలు యిలా అన్నాడు, "దేవునికి, క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగునుగాక" (21 వ.), "తరతరములు" అనే మాటను గమనించు. అవును, సంఘము దేవుని నిత్య సంకల్పంలో ఉంది. దాని ద్వారా తరతరములు సదాకాలము ఆయన మహిమపరచబడాలి. దేవుడు ఏది సంకల్పించాడో, ప్రవక్తలు దేనిని ప్రవచించారో, క్రీస్తు ప్రభువు దేన్ని ప్రకటించాడో దాని నెరవేర్పు సంఘమేయని పౌలు బోధించాడు.

వెయ్యేండ్ల పరిపాలన వాదమే నిజమైయున్నట్టయితే, దేవుని సంకల్పంలో సంఘము ఎలా చేర్చబడియుండేది? అది చేర్చబడియుండేది కాదు. పాత నిబంధనలోని ఒకే ప్రవచనం ఎలా దీనికి చెందినదై యుంటుంది? ఏదియూ ఉండేది కాదు. ఆ సిద్ధాంతం ప్రకారం, అసలైన సంసిద్ధత, ఉద్దేశం మాత్రం రాజ్యం కొరకే, కాని రాజ్యం నిరాకరింప బడినప్పుడు, సంఘం దానికి బదులు ఏర్పాటు చేయబడిందట.

క్రైస్తవ యుగం ఆకస్మిక సంభవపు యుగమా? అది నిరాశతో క్రిందికి జారవిడువ బడిందా? అది రాజ్యం వచ్చేవరకు దాని స్థానాన్ని పూరించే ఒక బదిలియా? రాజ్యం కొరకు ఎదురు చూస్తూ, ఆ రాజ్యం కొరకు ఏలిక వర్గాన్ని సిద్ధం చేసే ఏర్పాటా? కాదు.

గనుక, వెయ్యేండ్ల పరిపాలనా వాదుల దృష్టిలో, సంఘము, రక్షణ సంకల్పము, ఈ యుగానికే చెందిన వింతైన యితర విషయాలు అల్పమైన స్థానాన్ని ఎలా ఆక్రమించాయో గ్రహించడం కష్టం కాదు. వారి సిద్ధాంతమే వాటికి ఆ స్థానాన్ని యిస్తున్నాయి. పెద్ద సంఘటన, ఉచ్ఛ స్థితి, వారికి యింకా ముందుంది, దాని కొరకు

నిరంతరం కనిపెట్టుతూ వారు జీవితాన్ని గడుపుతున్నారు. ఆ ఉచ్ఛ స్థితి దేనితో కూడినదై యుంటుంది? కర్మకాండతో కూడిన ఒక భూ సంబంధమైన రాజ్యం మరియు పునరుద్ధ రించబడిన యూదా మత తత్వ రూపాలు. క్రైస్తవ్యం యొక్క నిజ స్వరూప శక్తిని ఈ సిద్ధాంతం ఎంతగా కూలదోస్తుందో గదా! అది (నిజ స్వరూపంనుండి) ఛాయలకు తిరిగి వెళ్లడమే సుమీ! అది అపాయకరం.

## ముగింపు

నేడుగాని, ఎప్పుడేగాని భూమిమీద దేవునికి ఉన్న, ఉండబోయే రాజ్యము సంఘమే. అది ఆయన నిత్య సంకల్పంలో భాగమైయుంది. గంభీరమైన ప్రాముఖ్యతగల స్థానాన్ని క్రొత్త నిబంధన దానికి ఆరోపించుతోంది. అది ఘనమైనది; దాని ప్రక్క ప్రతి సంస్థయు పొట్టిగా లేక మరుగుజ్జుగా చేయబడింది. క్రీస్తు ప్రభువు దానిపై ఏలుబడి చేస్తూ ఉంటాడు. ఆయన శత్రువులందరు తనకు పాదపీఠముగా చేయబడువరకు ఆయన రాజ్యపాలన చేయాలి. “కడపట నశింపజేయబడు శత్రువు” “మరణం” (1 కొరింథీ. 15:25, 26), కడపటి దినమున నీతిమంతులు, దుష్టులు పునరుత్థానులుగా చేయబడునప్పుడు, అది లయపరచబడుతుంది (యోహాను 5:28, 29; 6:44; 12:48).

అపొ. 24:15లో చెప్పబడినట్టు “పునరుత్థానం జరుగబోతుంది” అక్షరార్థమైన వెయ్యి సంవత్సరాలచే వేరు చేయబడిన రెండు పునరుత్థానాలు–నీతిమంతులకు ఒకటి, దుష్టులకు మరొకటి ఉండవు. మృతులు అక్షయులుగా అంత్యదినమున లేపబడినప్పుడు కడపటి శత్రువైన మరణం నశింపజేయబడుతుంది, ప్రభువైన క్రీస్తు రాజ్యాన్ని తండ్రియైన దేవునికి అప్పగించుతారు. ఆ రాజ్యం ఎదుట పాతాళలోక ద్వారములు నిలువనేరవు – అది నిశ్చలమైన రాజ్యం, నిరంతరం నిలుచు రాజ్యం.

తమ ఆత్మలకు నివాసమున్నట్టు క్రైస్తవులు నమ్ముతారు, ఆ గృహం కొరకే వారు ఎదురు చూస్తారు. అది భూ సంబంధమైన నివాసం కొరకైన నిరీక్షణ కాదు, అయితే వారి కొరకు “అక్షయ మైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యము … పరలోకమందు భద్రపరచబడియున్నది” (1 పేతురు 1:4, 5).